తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
11 జూన్ 2026
పేజీలు : 8



## అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి:కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 10:( జనం సాక్షి )**
అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ× జిల్లాలో సుమారు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 10 లక్షల మంది వరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. వివిధ కారణాల వల్ల మిగిలిన 20 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, బీఎల్ఓలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని స్పష్టం చేశారు.మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. అనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రస్తుతం జిల్లాలో అనామలీలను గణనీయంగా తగ్గించగలిగామని, గతంలో 30 శాతం ఉన్న అనామలీలను ప్రస్తుతం 20 శాతానికి తగ్గించామని తెలిపారు. 80 శాతం మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో సిస్టమ్ ద్వారా గుర్తించిన అనామలీలకు నోటీసులు జారీ చేసి పరిశీలన చేపడతామని చెప్పారు.ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలు గల ప్రతి అనామలీ ఓటరుకు నోటీసులు జారీ చేసి, వారి వివరణలు స్వీకరించి సవరణలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరుస్తామని తెలిపారు.పాత ఎస్ఎస్ఆర్ జాబితాలో ఉండి మ్యాపింగ్ కాని ఓటర్లు మిగతా 2లో



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం
## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆత్మకూర్ (ఎస్)మండలం నెమ్మికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతుందని తెలిపారు.గ్రామ సభలు మిగతా 2లో

## మాదకద్రవ్యాల అనర్థాల పట్ల అవగాహన కోసం పోలీసు వినూత్న కార్యక్రమం

**డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటిన పోలీసులు**
**నేరేడుచర్ల (జనంసాక్షి )**
మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంత మొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండలంలో గల ప్రభుత్వ హెల్త్ సెంటర్ నందు స్థానిక ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పున్నా నాగిని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు పాతర 50 కార్ల కాన్వాయ్‌తో మంత్రి పర్యటన

**మాడుగులపల్లి, జూన్ 10( జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం మాడుగులపల్లి మండలంలో జరిపిన పర్యటన చర్చనీయాంశంగా మారింది సాధారణంగా మంత్రుల పర్యటనల్లో భద్రతా వాహనాలు ఉండటం సహజమే అయినప్పటికీ, ఏకంగా 50 కార్ల భారీ కాన్వాయ్‌తో ఆయన మండలానికి చేరుకోవడం స్థానికంగా విమర్శలకు దారి తీసింది దేశంలో ఇంధన పొదుపును ప్రోత్స హించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నాయి. సామాన్య ప్రజలు సైతం ఇంధన ధరల భారంతో పొదుపు మంత్రం పాటిస్తుంటే,



బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక రాష్ట్ర మంత్రి ప్రజా నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇంత పెద్ద సంఖ్యలో వాహనాలతో పర్యటించడంపై సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**కార్యకర్తల హంగామానే కారణమా?**
అయితే, ఈ పర్యటనలో మంత్రి అధికారిక వాహనాలతో పాటు, ఆయనను ప్రసన్నం చేసుకోవడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తమ సొంత వాహనాలతో కాన్వాయ్‌లో చేరడం వల్లే వాహనాల సంఖ్య ఇంతగా పెరిగిందని మంత్రి వర్గీయులు చెప్తున్నారు ఏది ఏమైనప్పటికీ, పర్యావరణ స్పృహ, ఇంధన పొదుపుపై సమా జానికి ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా భారీ హంగామాతో పర్యటించడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు.

## పసునూరు గ్రామ సభలో సీఐ దూది రాజు అవగాహన కార్యక్రమం

**అరైవ్ అలైవ్‌పై ప్రజలకు సూచనలు ?**
**శాంతిభద్రతలు, సైబర్ మోసాలపై**
**అప్రమత్తంగా ఉండాలని పిలుపు**
**నల్లగొండ, జూన్ 10( జనంసాక్షి)**
నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దూది రాజు ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదని, పల్లెలు బాగుంటేనే అన్నదాత బాగుంటాడని, అన్నదాత బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**అరైవ్ అలైవ్ కార్యక్రమంతో రోడ్డు ప్రమాదాల నివారణ**
అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై మాట్లాడిన సీఐ దూది రాజు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం కుటుంబాల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. అధిక వేగం ఒక్క క్షణంలో జీవితాలను మార్చేస్తుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, నియంత్రణతో వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.




**శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు**
గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని సీఐ స్పష్టం చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. భూ వివాదాలు వంటి సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచిస్తూ, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**
ఇటీవల పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ దూది రాజు సూచించారు. ఫోన్ ద్వారా ఎవరికీ ఓటీపీలు, బ్యాంకు వివరాలు చెప్పవద్దని, బ్యాంకు సిబ్బంది ఎప్పుడూ అలాంటి మిగతా 3లో



## సేంద్రియ ఎరువుల వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు
## కార్యనిర్వాహణ అధికారి శోభారాణి

**వలిగొండ,జూన్ 10( జనం సాక్షి )**
మండలంలోని సంగెం గ్రామాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసి, నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం ఘన , ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఎస్ ఎల్ డబ్ల్యు ఎం సందర్శించి, సహజ పద్ధతుల్లో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించిన మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు. వ్యర్థాల నుండి మిగతా 3లో

## మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి : కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 10 (జనం సాక్షి)**
మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తి గారి కట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, కౌన్సెలింగ్ లు ఇవ్వాలని సూచించారు. విద్యా సంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే





చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా, నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## త్రీ యా రీ లైవ్ బ్రాండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### డాక్టర్ ఔరవీందర్ రెడ్డి



**హాలియా జనం సాక్షి జూన్ 10 :**
హాలియా పట్టణంలోని టైం పాఠశాలలో రేపు సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న "త్రియారీ లైవ్ బ్యాండ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ నులక రవీందర్ రెడ్డి మరియు ప్రముఖ గాయకుడు చెన్ను అఖిలేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని టైం స్కూల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రవీందర్ రెడ్డి, అఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో అఖిలేశ్వర్ రెడ్డి తన స్వగ్రామం నుంచి ప్రేక్షకులకు ప్రత్యక్ష సంగీత ప్రదర్శన చేస్తారని తెలిపారు. సంగీతం, ఎనర్జీ, భావోద్వేగాల సమ్మేళనంగా తీర్చే ఈ రాత్రి కార్యక్రమాన్ని ప్రతి వర్గానికి చెందిన ప్రజలు ఆస్వాదించాలని మరియు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు ప్రేక్షకులను విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మందనరేంద్ర రెడ్డి, కత్తి కోటిరెడ్డి, చెన్ను రాణా ప్రతాప్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు సంఘ?న కార్యదర్శులు మరియు పాఠశాల పరిపాలన మీటింగ్ తో కలిసి వేళకు అనుగుణంగా ఏర్పాట్ల ను పూర్తిచేసి దూరం పార్కింగ్, సౌకర్యాలు, శ్రావ్యదృశ్య ఏర్పాట్లు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండేటట్లుగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు. పాఠశాల నిర్వాహకులు ఎంట్రీ విధానం, సమాచారం కోసం స్థానిక పాఠశాల కార్యాలయానికి సంప్రదించమని ఏర్పాటు చేసినవారు కోరారు.

## రోడ్డు భద్రత.. ప్రాణాలకు రక్షణ : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 10 (జనం సాక్షి)**
రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి ప్రాణాలకు రక్షణగా నిలిచే అత్యవసరమైన అంశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... రోడ్డుపై ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంతో మంది కుటుంబాల జీవితాలను కాపాడుతుందన్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడానికి ఇది దోహదపడుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత వహించడం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎన్నో ప్రాణాంతక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ను ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు పక్కన కూర్చున్న వారు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. వాహనాన్ని పరిమిత వేగంతో మాత్రమే నడపాలని, వేగం పెరిగే కొద్దీ ప్రమాదాలు జరిగే అవకాశం, వాటి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం, మత్తు పదార్థాలను సేవించి ఎప్పుడూ వాహనం నడపకూడదన్నారు. ఇది మీ ప్రాణాలకే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లలో మాట్లాడటం, మెసేజ్ చేయడం వంటివి చేస్తే మీ ఏకాగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్, బోర్డులు, సూచికలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలన్నారు. వాహనదారులు సైతం పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికేట్ వెంట ఉంచుకోవాలన్నారు. ఇటీవల కూసుమంచి మండలంలో యాక్సిడెంట్ కు గురైన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు ప్రజలకు తెలియజేశారు. అదేవిదంగా



ప్రమాదానికి గురై చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధర్మ తండా చెందిన జర్పుల లలిత కుమారుడు సందీప్ యాక్సిడెంట్ గురై చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ T సంజీవ్ కూసుమంచి SI నాగరాజు తిరుమలయపాలెం SI జగదీష్, నేలకొండపల్లి SI సంతోష్, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్SI I స్రవంతి, PSI దివ్య, కూసుమంచి ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఏవో , ఎంఈఓ, ఆర్ డ బి డిపార్ట్మెంట్, ఇతర అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ కాంచారి సైదమ్మ, గ్రామ ప్రజలు విద్యార్థినులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి:కలెక్టర్ దివాకర టీఎస్

ఎన్నికల సంఘం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని, రేషన్ కార్డును గుర్తింపు పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని ఓటర్ల ప్రస్తుత స్థితి, గ్రామంలోనే నివసిస్తున్నారా, జీవించి ఉన్నారా లేదా, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనన తేదీలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.

జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సిఇ ఉంటుందని వివరించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.

జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు స్వీకరిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బీఎల్‌వో వివరాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, రమేష్, పి. నాగరాజు, బీజేపీ ప్రతినిధులు రాజేష్, వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాలరావు, సత్యనారాయణ, సిపిఎం డి.తిరుపతి, ఎన్.వీరబాబు, ఆప్ ప్రతినిధి పి.శ్రీనివాస్, టీడీపీ పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, బిఎస్పి సిహెచ్ నాగేశ్వర రావు, ఎం.నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి, తహసీల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో హసింఅలీ, మెడికల్ ఆఫీసర్ రమ్యరెడ్డి, ఏవో దివ్య, ఎంఈఓ ధారసింగ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 12 న తుంగతుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాలకు వేలంపాట

**తుంగతుర్తి జూన్ 10 (జనంసాక్షి)**
వివిధ ఎక్సైజ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈ నెల 12 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు, బుధవారం మాట్లాడుతూ ఈ వేలం పాట తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు, హీరో హోండా ప్యాషన్ ప్లస్, హీరో స్పెండర్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్, గ్లామర్, ప్యాషన్ ప్లస్, ఆటో రిక్షా, హీరో గ్లామర్ బైక్, టీవీఎస్ స్పోర్ట్స్ బైక్, సిబి షైన్ క్రం మొత్తంగా 9 వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు పాటలో పాల్గొనే ఆసక్తిదారులు ప్రతి వాహనం యొక్క నిర్ణయించిన ధరలో సగం వాటా ఈఎండి చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు, వేలం పాటలో వాహనం లభించని వారి యొక్క డిపాజిట్ తిరిగి చెల్లించబడు తుందని తెలిపారు, వేలంపాటలో వాహనాన్ని దక్కించుకున్న వారు వారి డిపాజిట్ మొత్తాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని చెల్లించి వాహనాన్ని పొందవచ్చు అని తెలిపారు.

### పసునూరు గ్రామ సభలో సీఐ దూది రాజు అవగాహన కార్యక్రమం

వివరాలు అడగరని స్పష్టం చేశారు. తెలియని లింక్‌లను క్లిక్ చేయడం, వ్యక్తిగత సమాచారం పంచుకోవడం వల్ల మోసాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీఐ దూది రాజు పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజల భద్రత, సామాజిక బాధ్యతల పట్ల ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని ఆయన కోరారు.

### సేంద్రియ ఎరువుల వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు

సహజసిద్ధంగా తయారయ్యే సేంద్రియ ఎరువుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు, సేంద్రియ ఎరువుల తయారీ మరియు వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తదుపరి ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, నిల్వ , రవాణా ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం చేపట్టేందుకు ప్రజలను ప్రోత్సహించాలని సంబంధిత బృందానికి ఆదేశించారు. నర్సరీ నిర్వహణ, మొక్కల సంరక్షణ, పచ్చదనం పరిరక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని, వణసేవక్, ఫీల్డ్ అసిస్టెంట్, బృందం చేపడుతున్న కృషిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, వ్యవసాయాభివృద్ధి , హరితహారం కార్యక్రమాల అమలుపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జితెందర్ రెడ్డి , సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.



## యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేసిన ఉపసర్పంచ్ సాయి ప్రసాద్

**గుండాల జూన్ 10 ( జనంసాక్షి)**
మండల కేంద్రంలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ యువకులకు కెట్ కిట్ పంపిణీ చేశారు ఈసందర్భంగా ఉపసర్పంచ్ సాయి ప్రసాద్ మాట్లాడుతు యువకులు ఆన్లైన్ గేమ్స్ మొబైల్స్ వాడుతూ తప్పుద్రోవ పట్టకుండా చదువుతోపాటు గ్రామంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా పంపిణీ చేశామన్నారు శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం అంటూ . యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, క్రీడలపై దృష్టి సారించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామంలోని క్రీడాకారులకు తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. కిట్లు అందుకున్న యువత ఉపసర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి జూన్ 10 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలు భారతీయ జనతా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంకినేని ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు జీవించాలాని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లెపాక సాయిబాబు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఉప్పల లింగయ్య, గాజుల మహేందర్, యల్లబోయిన భిక్షం,రామచంద్రు,పులిపంపుల సైదులు, లింగమల్లు, పాపారావు,రఫిక్, సందీప్,నవీన్, అంజయ్య, వెంకటనారాయణ, విజయ్, సుధాకర్, నాగయ్య, నర్సయ్య, రవి, వెంకన్న,రమేష్, కొమరయ్య,అనిల్,కుమార్,భరత్, నరేందర్, రావన్,బాలకోటి, సందీప్,శంకర్,సౌనయ్య తదితరులు పాల్గొన్నారు





## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు**

**నాగార్జునసాగర్ జూన్ 10, జనంసాక్షి**
నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బుధవారం నాగార్జునసాగర్ యూనిట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలోస్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్- 99 కార్యక్రమంలో భాగంగా ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావు ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ లోని అభిరామేశ్వరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చెత్తను, వృధా ప్లాస్టిక్ ను ఏరివేసి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు, దాని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుండే విధంగా బాధ్యతగా వుండాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణతో పాటు, జీవన మనుగడకు దోహదం చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐలు రఘు, వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు పుల్లయ్య, రవీందర్,యూసుఫ్ లు జెన్కో,సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డికి సన్మానం

**జనం సాక్షి /ఆలేరు జూన్ 10**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామా పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి బదిలీపై వెళ్తున్న క్రమంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ బుధవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా టంగుటూరికే పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టానని ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీలో తమ వంతు సేవలు అందించామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూపెల్లి అక్షయ రాజు, వార్డు సభ్యులు మనీషా, సబిత, రమేష్, లతా, వంశీ,మధుసూదన్,సుభాష్,రవి, సంపత్ , కారోబార్ బాపురెడ్డి,వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో బెల్ట్ షాపుల నియంత్రణకు విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల (VDC) ఏర్పాటు

**మునుగోడు, జూన్ 10,( జనం సాక్షి)**



మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాల్లో మద్యం , బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించడమే ధ్యేయంగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మండలంలోని 28 గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీలను (ఎఆఅ) ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను నిర్మూలించడంతో పాటు, మద్యాన్ని పూర్తిగా నియంత్రించేలా చర్యలు తీసుకోనున్నారు. ముఖ్యంగా ఈ కమిటీలలో మహిళలకు కూడా భాగస్వామ్యం కల్పిస్తున్నారు. మహిళల ప్రాతినిధ్యంతో గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే విధంగా కమిటీ సభ్యుల కూర్పును సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సోలిపురం, చోల్లేడు, కొంపల్లి, చీకటిమామిడి గ్రామాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీసీసీబీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆయా గ్రామాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఈ కమిటీల ఏర్పాటుకు సంబంధించి సమావేశం నిర్వహించి చర్చించారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటానికి, యువతను వ్యసనాలకు దూరం చేయడానికి ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తేర్యాల, చాడ గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు..

### ముఖ్య అతిథులుగా హాజరై అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన రూరల్ సీఐ శంకర్ ,పాల్గొన్న ఎస్సై అశోక్

**మోటకొండూరు, జూన్ 10 (జనంసాక్షి):-**
మోటకొండూరు మండల పరిధిలోని తేర్యాల మరియు చాడ గ్రామాలలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ సభలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), విద్యుత్ శాఖ ఏఈ, అగ్రికల్చర్ ఆఫీసర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర మండల స్థాయి అధికారులు హాజరై గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమాలకు యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఏం శంకర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ,మోటకొండూరు ఎస్సై డి. అశోక్ తమ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వారు వాహనదారులకు, గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ మరియు ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పక్కాగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు నిర్లక్ష్యం వహించకుండా, జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఇళ్లకు చేరాలని, మీ కుటుంబాలకు మీరే ఆసరా అని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల రహిత మండలంగా మోటకొండూరును మార్చడానికి ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మోడీ పాలన ప్రగతికి దర్శనం



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 10(జనంసాక్షి)**

ప్రజాస్వామ్య భారతదేశ చరిత్రలో ప్రజలచే నేరుగా ఎన్నికై అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడిగా నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, ఆయన 12 ఏళ్ల సువర్ణ పాలన దేశ ప్రగతికి అసలైన దర్పణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మసూదన్ రెడ్డి ఉద్ఘాటించారు. దేశాన్ని అత్యధిక రోజులు పరిపాలించిన ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 4,399 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని, "విశ్వాస్, వికాస్, జన్ కళ్యాణ్" అనే మహోన్నత లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం అప్రతిహతంగా ముందుకు సాగుతోందని ప్రశంసించారు.

గత యూపీఏ ప్రభుత్వాల హయాంలో దేశం కుంభకోణాలు, అవినీతితో కునారిల్లిందని, మోదీ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులను సమూలంగా మార్చేశారని నాయకులు గుర్తుచేశారు. దశాబ్దాలుగా పాతుకుపోయిన వలసవాద భావజాలం నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడమే ఈ పన్నెండేళ్లలో జరిగిన అతిపెద్ద మార్పుగా అభివర్ణించారు. నూతన విద్యావిధానం, పాత చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత అమలు, వాణిజ్య కోర్టుల ఏర్పాటు మోదీ దార్శనికతకు నిదర్శనమన్నారు. 'ఇండియా ఫస్ట్' అనే బలమైన విదేశాంగ విధానంతో ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠను శిఖరాగ్రానికి చేర్చారని, విదేశీ ప్రతినిధులకు తాజ్ మహల్ నమూనాల స్థానంలో భగవద్గీతను బహుకరిస్తూ భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతున్నారని కొనియాడారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకుండా ప్రగతికి బాటలు వేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర పన్నుల పంపిణీ వాటాను 42 శాతానికి పెంచడం ద్వారా తెలంగాణకు భారీగా నిధులు అందుతున్నాయన్నారు. గడిచిన పదేళ్లలో లక్ష కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్స్ వచ్చాయని, రైల్వే బడ్జెట్ గతంలో రూ.258 కోట్లు ఉంటే నేడు రూ.5,336 కోట్లకు పెరిగిందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఎకనామిక్ కారిడార్లు, బీబీనగర్ ఎయిమ్స్, కొత్త నవోదయ విద్యాలయాలు తదితర ప్రాజెక్టులు కేంద్రం సహకారానికి ప్రబల నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి జనధన్, కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం స్వనిధి, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది పేదలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. "మోదీ అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే మోదీ" అని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, బీజేపీ అర్బన్ టౌన్ అధ్యక్షుడు వాగదాని రామకృష్ణ, ఎండోమెంట్ సెల్ కన్వీనర్ ఈశ్వరప్రగడ రామారావు, మంద సరస్వతి, మారుతి వీరభద్ర ప్రసాదు పూజారి, బోయినపల్లి సురేష్, రుద్రగాని మాధవ్, తాజ్నోత్ భద్రం, దాసరి వీరభద్రం, శ్రీరామనే మణి, నాగమణి, విజయలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య భారతదేశ చరిత్రలో ప్రజలచే నేరుగా ఎన్నికై అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడిగా శ్రీ నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, ఆయన 12 ఏళ్ల సువర్ణ పాలన దేశ ప్రగతికి అసలైన దర్పణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మసూదన్ రెడ్డి ఉద్ఘాటించారు. దేశాన్ని అత్యధిక రోజులు పరిపాలించిన ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 4,399 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని, "విశ్వాస్, వికాస్, జన్ కళ్యాణ్" అనే మహోన్నత లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం అప్రతిహతంగా ముందుకు సాగుతోందని ప్రశంసించారు.

**వలసవాద భావజాలం నుంచి విముక్తి..**

గత యూపీఏ ప్రభుత్వాల హయాంలో దేశం కుంభకోణాలు, అవినీతితో కునారిల్లిందని, మోదీ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులను సమూలంగా మార్చేశారని నాయకులు గుర్తుచేశారు. దశాబ్దాలుగా పాతుకుపోయిన వలసవాద భావజాలం నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడమే ఈ పన్నెండేళ్లలో జరిగిన అతిపెద్ద మార్పుగా అభివర్ణించారు. నూతన విద్యావిధానం, పాత చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (ఃఔ) అమలు, వాణిజ్య కోర్టుల ఏర్పాటు మోదీ దార్శనికతకు నిదర్శనమన్నారు. 'ఇండియా ఫస్ట్' అనే బలమైన విదేశాంగ విధానంతో ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠను శిఖరాగ్రానికి చేర్చారని, విదేశీ ప్రతినిధులకు తాజ్ మహల్ నమూనాల స్థానంలో భగవద్గీతను బహుకరిస్తూ భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతున్నారని కొనియాడారు.

**ఆర్థిక, మౌలిక రంగాల్లో అద్భుత వృద్ధి..**

మౌలిక సదుపాయాల కల్పనపై గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.12.2 లక్షల కోట్లు వెచ్చిస్తున్నామని, రూ.22 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ వసూళ్లు, రూ.67 లక్షల కోట్ల భారీ విదేశీ మారక నిల్వలతో దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారిందని వివరించారు. డీబీటీ విధానం ద్వారా దళారీ వ్యవస్థను రూపుమాపి రూ.50 లక్షల కోట్లను నేరుగా పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. పీఎల్ఐ పథకం కింద రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 12 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, రక్షణ రంగంలో 65 శాతం స్వదేశీ ఉత్పత్తులతో రక్షణ ఎగుమతులకు బాటలు పడ్డాయని తెలిపారు. స్టార్టప్ ఇండియా ద్వారా 120కి పైగా యూనికార్న్ సంస్థలు ఆవిర్భవించాయని, వ్యవసాయ, పాడి పరిశ్రమల్లో రికార్డు స్థాయి ఉత్పత్తి సాధిస్తూ స్వయంసమృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రైల్వే రంగంలో ఆధునీకరణ వేగవంతమైందని, దేశవ్యాప్తంగా 164 వందే భారత్ రైళు పరుగులు పెడుతున్నాయని పేర్కొన్నారు.

**తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు..**

రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకుండా ప్రగతికి బాటలు వేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర పన్నుల పంపిణీ వాటాను 42 శాతానికి పెంచడం ద్వారా తెలంగాణకు భారీగా నిధులు అందుతున్నాయన్నారు. గడిచిన పదేళ్లలో లక్ష కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్స్ వచ్చాయని, రైల్వే బడ్జెట్ గతంలో రూ.258 కోట్లు ఉంటే నేడు రూ.5,336 కోట్లకు పెరిగిందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఎకనామిక్ కారిడార్లు, బీబీనగర్ ఎయిమ్స్, కొత్త నవోదయ విద్యాలయాలు తదితర ప్రాజెక్టులు కేంద్రం సహకారానికి ప్రబల నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి జనధన్, కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం స్వనిధి, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది పేదలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. "మోదీ అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే మోదీ" అని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, బీజేపీ అర్బన్ టౌన్ అధ్యక్షుడు వాగదాని రామకృష్ణ, ఎండోమెంట్ సెల్ కన్వీనర్ ఈశ్వరప్రగడ రామారావు, మంద సరస్వతి, మారుతి వీరభద్ర ప్రసాదు పూజారి, బోయినపల్లి సురేష్, రుద్రగాని మాధవ్, తాజ్నోత్ భద్రం, దాసరి వీరభద్రం, శ్రీరామనే మణి, నాగమణి, విజయలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

❑ చెరువుపల్లి సర్పంచ్ మాతృమూర్తి మృతిగ్గాంతి వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి

❑ సర్పంచ్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓదార్పు

**మాడుగులపల్లి, జూన్ 10( జనం సాక్షి ):**

మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామ సర్పంచ్ మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు చెరువుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి, సర్పంచ్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం సర్పంచ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను కలిసి తన గాఢ సానుభూతిని తెలియజేశారు తల్లి కోల్పోవడం ఏ కుటుంబానికైనా తీరని లోటని పేర్కొంటూ, ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, సర్పంచులు అరూరి నరేష్,బెల్లి జానయ్య, ప్రభాకర్ రెడ్డి, ఇటిక్యాల నాగిరెడ్డి, కుక్కల రమేష్,వేముల సందీప్, రామకృష్ణ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

## పోచంపల్లి కే.జీ.బీ.వీ ని సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (జనం సాక్షి):**

పోచంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి బుధవారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న నాబార్డ్ పనులు, విద్యుత్, పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. సివిల్ పనులను పాఠశాల పునఃప్రారంభం నాటికి సంబంధిత ఎస్.ఓ.లు సమన్వయంతో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయానికి రోజువారీగా పారిశుధ్య పనులు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సివిల్ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వంటగదిని శుభ్రంగా నిర్వహించాలని, వంట సరుకులను జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు





## రిటైర్డ్ ఏఈ మహబూబ్ అలీ మృతి పట్ల ఈద్గా కమిటీ సంతాపం

**దేవరకొండ, జూన్ 10(జనం సాక్షి )**

దేవరకొండ పట్టణ రిటైర్డ్ విద్యుత్ శాఖ ఏఈ జనాబ్ మహబూబ్ అలీ మృతి పట్ల స్థానిక ఈద్గా కమిటీ సంతాపాన్ని ప్రకటించింది.ఈ సందర్భంగా బుధవారం తాహెరా గార్డెన్ లో ని మహబూబ్ అలీ భౌతికకాయం వద్ద కమిటీ సభ్యులు నివాళులు అర్పించారు. మహబూబ్ అలీ మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ బాధను భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని పేర్కొన్నారు. మహబూబ్ అలీ తన విశాల హృదయంతో దేవరకొండ ఈద్గా కోసం స్థలాన్ని దానం చేశారని, ఇది వారి మంచి మనసుకు నిదర్శనమని, పేదలకు, బలహీన వర్గాలకు అపన్న హస్తం అందించే వారని ఈ సందర్భంగా కమిటీ కొనియాడింది. విద్యుత్ రంగంలో సేవలు అందించడమే కాకుండా, 1969 లో జరిగిన తెలంగాణ ఉద్యమం లో కూడా మహబూబ్ అలీ కీలక పాత్ర పోషించారాని తెలిపింది. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ సాలర్, మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగీర్, కౌన్సిలర్ ఎస్ కె నవీద్, షబ్బీర్, ఖాజా మైనుద్దీన్, ఎండి ముజీబ్, ఎండి సలీమ్, ఎండి అఫ్రోజ్, ఎండి షఫీ ఉల్లా, ఇర్ఫాన్, పాషా, ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారుల వెడల్పు పనులు పూర్తి చేయండి

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 10 ( జనంసాక్షి )**

ఖమ్మం కార్పొరేషన్ ప్రజ సమస్యలపై పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం సాగించే పార్టీ సిపిఎం మాత్రమేనని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన సిపిఎం ఖమ్మం టూ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం సుందరయ్య భవన్ లో డి వీరబాబు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో చాలా నెలలు నుంచి రైల్వే స్టేషన్ రోడ్ వెడల్పు పనులు, ఆర్ టి ఓ ఆఫీస్ రోడ్ వెడల్పు పనులు, పి ఎస్ ఆర్ రోడ్ వెడల్పు పనులు ఇలా చాలా రోడ్లు పనులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే రహదారులు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ప్రభావం చూపే ప్రతి సమస్యపై ముందుండి పోరాటం చేయడం కమ్యూనిస్టుల లక్షణమని, పాలకులు తీసుకునే ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలు మొదటగా ఆశ్రయించేది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే రాజకీయ శక్తిగా సిపిఎం నిలుస్తోందని ఆయన వివరించారు. ఖమ్మం నగర అభివృద్ధిలో సిపిఎం పాలన కీలక పాత్ర పోషించిందని గుర్తుచేస్తూ, మాజీ నాయకులు చిర్రావూరి లక్ష్మి నరసయ్య చేసిన సేవలను ఆయన ప్రస్తావించారు. వారి హయాంలో నిర్మించిన రహదారులు, సైడ్ డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అదే విధంగా మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన అఫ్రోజ్ సమీనా ఆదర్శవంతమైన పాలన అందించారని కొనియాడారు. ప్రస్తుతం ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఖమ్మం నగర ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, మచ్చా సూర్యం, బి రవీంద్ర, నరకంటి కుమారి, హుస్సేన్, ఫకీరు సాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు సెకండ్ ఫేజ్ అడ్మిషన్లు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (జనం సాక్షి):** మండలంలోని దేశ్‌ముఖి గ్రామ పరిధిలో గల భువనగిరి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండో విడత (సెకండ్ ఫేజ్) అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత తెలిపారు. ఈ అడ్మిషన్ల కోసం 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థినులు ఈ నెల 11వ తేదీన నేరుగా ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 6 గంటలకే కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా ఫిజికల్ టెస్ట్ (శారీరక సామర్థ్య పరీక్ష), మెడికల్ టెస్ట్, వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులై ఉండటంతో పాటు కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు కలిగి ఉండాలని, కంటి చూపు సంబంధిత లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉండకూడదని తెలిపారు. ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నందున విద్యార్థినులు ట్రాక్ ప్యాంట్, టీ-షర్ట్, షూస్ ధరించి రావాలని సూచించారు. అలాగే విద్యా ధ్రువీకరణ పత్రాల అసలు ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు. ఆర్మీ తరహా క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణతో పాటు విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ఈ కళాశాల కృషి చేస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (జనం సాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న స్టాటిస్టిక్స్ లెక్చరర్ మరియు లైబ్రేరియన్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత తెలిపారు. సంబంధిత విభాగాల్లో పీజీ, పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ లోగా నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, సంబంధిత విద్యార్హతలు మరియు అనుభవ ధ్రువీకరణ పత్రాలను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7306981947, 7995010687 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత తెలిపారు.



## బైకు అదుపు తప్పి వ్యక్తిమృతి



**కామేపల్లి,జూన్ 10 (జనం సాక్షి):** కామేపల్లి గ్రామానికి చెందిన షేక్ మోహిన్ పాషా,వయసు 47 సంవత్సరాలు,అనే వ్యక్తి ంఖ20ంఒ9922 గల ద్విచక్ర వాహనంపై ఈరోజు ఉదయం 8:30 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి ఇల్లందు వెళ్లి మరల తిరిగి వస్తున్న సమయంలో ఊట్కూరు గ్రామ శివారికి వచ్చేసరికి అట్టి వ్యక్తి నడిపే బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో,రోడ్డు పక్కన పొలంలో పడిపోయి చనిపోవడం జరిగింది, ఇట్టి విషయంపై అతని భార్య షేక్ మై బూబి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



## సిపిఐ సీనియర్ నాయకుడు మేడిది నారాయణరెడ్డి మృతి

### నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, శ్రేణులు.

**ఖమ్మం రూరల్, జూన్ 10(జనంసాక్షి)** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డుకు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు మండల సమితి సభ్యుడు మేడిది నారాయణరెడ్డి(77) అనారోగ్యంతో ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ తరపునుంచి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బానోతు రామకోటి, ఎడ్లపల్లి శంకరయ్య, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగ వెంకటనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ సీనియర్ నాయకుడు మామిండ్ల సుదర్శన్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి త్రివేణి విద్యార్థుల నగదు వితరణ

### ప్రముఖ సినీ నటుడు

**ఖమ్మం, (జనంసాక్షి) :**

నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా త్రివేణి పాఠశాల విద్యార్థులు సేకరించిన సహాయ నిధి నుంచి 1,01,116 రూపాయల నిధిని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బసవతారకం హాస్పిటల్ చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి అందించి, శాలువా తో సత్కరించారు. త్రివేణి పాఠశాల ల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, బసవతారకం హాస్పిటల్స్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ గారిని వారి జన్మదినం సందర్భంగా కలిసి పిల్లలు సేకరించిన నిధి నుంచి 1,01,116 రూపాయలు అందజేయడం జరిగింది. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి సంస్థలు మానవత్వం మనిషి తత్వం అనే నినాదంతో అనేక ఛారిటీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి అని తెలియజేశారు. కరోనా సమయంలో గానీ, మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా కాని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్ల వితరణలో గాని, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో నిధిని సేకరించి ప్రతి సంవత్సరం గవర్నర్ సహాయనిధికి అందజేయడం జరుగుతుంది. ఇలా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా త్రివేణి విద్యాసంస్థలు, త్రివేణి విద్యార్థులు ఛారిటీ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటారని డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు బాలకృష్ణ మాట్లాడుతూ త్రివేణి పిల్లల సహాయ మరియు సేవా నిరతిని కొనియాడుతూ ×పిల్లలు యువతరానికి నాయకులు నవతరానికి వారధులు,భావితరానికి భారత దేశ మహాశక్తి× అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలకు సంబంధించిన సి ఓ అడ్మిన్ అప్పారావు,సి ఆర్ ఓ లు వెంకట్రావు, సాయి నరసింహారావు, సుబ్బారావు,సెంట్రల్ ఎకౌంట్స్ ఆఫీసర్ చెంచా రావు పాల్గొన్నారు.

## రైతు ప్రజా సంక్షేమం అభివృద్ధే కాంగ్రెస్ రాష్ట్రం ప్రభుత్వ ధ్యేయం

### ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య పిలుపు



**కామేపల్లి,జూన్ 10 (జనంసాక్షి):** రైతు ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం కొండాయి గూడెం,కామేపల్లి సహకార సంఘాల్లో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణాపురం పంచాయతీలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూముల్లో భూసారాన్ని పెంచుకోవాలంటే పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో ప్రజల సమస్యలు అధికారులు తెలుసుకొని సమస్యలు అక్కడికక్కడ పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇతర పార్టీల కలబొల్లి మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి,కొండయి గూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్,ఎస్సై శ్రీకాంత్,ఏవో తారా దేవి,సర్పంచులు అనురాధ, బుల్లి,ద్వాలి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పత్తే మహమ్మద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏపూరి మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు.తోటకూరి శివయ్య,మాజీ ఎంపీపీ సరిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

- ఎస్ఐ సాయి ప్రశాంత్
- హాలియాలో అవగాహన కార్యక్రమం

**హాలియా, జూన్ 10 జనంసాక్షి:** రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. బుధవారం హాలియా పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తల రక్షణ కవచం ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు భద్రతా పట్టీలు వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అలాగే నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, ప్రజల భద్రత కోసం నిఘా చిత్రీకరణ పరికరాల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి వీధి, వ్యాపార సంస్థ, ప్రధాన కూడళ్ల వద్ద నిఘా పరికరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాల నియంత్రణకు తోడ్పాటు అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు, వార్డు ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నలుగురు దొంగలు అరెస్ట్

- నాలుగు మోటార్ సైకిళ్లు స్వాదినం
- 24 గంటల వ్యవదిలోనే దొంగలను చేదించిన భద్రాచలం పోలీసులు



**భద్రాచలం జూన్ 10 (జనంసాక్షి)** భద్రాచలం పట్టణంలో ఈనెల 8వ తేదీ సోమవారం దొంగతనం కేసు నమోదు కాగా 9వ తేదీ మంగళవారం భద్రాచలం పట్టణ పోలీసులు 24 గంటలు గడవక ముందే కేసును ఛేదించి నలుగురు దొంగలను రిమాండ్ కు తరలించారు. భద్రాచలం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డిఎస్పి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ ఐ పి.శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో భద్రాచలం ఊరు చివరన వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా నలుగురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాదినపర్చుకున్నట్లు ఎస్ ఐ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ నలుగురు దొంగలు నల్గొండ ప్రాంతానికి చెందిన వారని, జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీరు గతంలో హైదరాబాద్, ఖమ్మం, తదితర ప్రాంతాలలో పలు మోటార్ సైకిల్ దొంగతనాలు చేశారని, వీరు దొంగతనం చేసిన మోటార్ సైకిళ్ళను ఓడిస్సా వెళ్లి అక్కడ గంజాయి సరపరా చేసే గంజాయి వ్యాపారులకు చోరీ చేసిన మోటార్ సైకిళ్ళు ఇచ్చి వారి వద్ద నుండి గం జాయి తీసుకొని రవాణా చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దొంగతనం చేసిన నాలుగు మోటార్ సైకిళ్ళు వేసుకొని ఓడిస్సా వెళ్లి అక్కడ వీరు దొంగతనం చేసిన మోటార్ సైకిళ్ళు ఇచ్చి గంజాయి తీసుకొని రావడానికి వెళుతుండగా పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నలుగురు దొంగలను ఎస్ ఐ పి.శ్యాం ప్రసాద్ న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయస్థానం వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. కేసును ఛేదిం చడంలో విశేష కృషి చేసిన భద్రాచలం టౌన్ అధికారులను, పోలీస్ సిబ్బం దిని భద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్ అభినందించారు. ప్రజలు తమ వాహనాలను భద్రమైన ప్రదేశాలలో పార్క్ చేయాలని, తాళాలు తప్పనిసరిగా వేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని భద్రాచలం పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



**నిడమానూరు జూన్ 10 జనంసాక్షి** నిడమానూరులో రైతులకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకతి సత్యం పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్త వహించాలని, ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి దళారులు నకిలీ విత్తనాలు తెచ్చి అమ్మే అవకాశం ఉందని, రైతులకు దాళారులు నకిలీ విత్తనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారుల సలహా మేరకు పంటలు వేసుకోవాలని తెలిపారు. వరి పంటలే కాకుండా వర్షభవ పంటలు, పప్పుధాన్యాలు వేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా

### ప్రధానోపాధ్యాయులు శేషు



**నాగార్జునసాగర్ జూన్ 10, జనంసాక్షి** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు శేషు పిలుపునిచ్చారు, బుధవారం నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ ఆదర్శ మోడల్ హైస్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇంటింటికీ తిరిగి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య వసతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు,డిజిటల్ క్లాస్ రూమ్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సకల వసతులు మన మోడల్ స్కూల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకోకుండా ఉచితంగా లభించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో కొత్తగా చేరిన చిన్నారి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా, పాఠ్యపుస్తకాలు నోట్బుక్కులు, పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజబాబు, లాలు, నరేష్, రాజేష్, భాగ్య, అరుణ, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మా శెట్టి అనంతరాములు ఎన్నిక పట్ల హర్షం

**మేళ్లచెరువు జనంసాక్షి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా మా శెట్టి అనంతరాములు నియమితులైనందుకుగాను మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వరగాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొప్పురావురి విజయశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తూములూరి ఆదిత్య, కోశాధికారి విడాల పురుషోత్తం, హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా మంగళవారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అనంతరాములు అందుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేద ఆర్యవైశ్యులకు, విద్యాపరంగా, వైద్య పరంగా చేయూతనిచ్చి ఆదుకోవాలని వారు అనంత రాములను కోరారు.



## ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు

ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు డిపో కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిపో కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఉండాల్సిందిగా ఉద్యోగులందరూ వారిని కోరారు. ఈ సందర్భంగా వారు అంగీకరించారు. త్వరలో డిపో నూతన కమిటీ పరిచయ కార్యక్రమానికి హాజరైవుతారని తెలిపారు. ఆర్టీసీ? కార్మికుల న్యాయమైన డిమాండ్లను?? రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి ప్రతి సమస్యకు పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే కార్మికులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎం జే ఖాన్, కార్యదర్శి జి.రాజేందర్, కోశాధికారి ఎన్ . హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి దేవరకొండ

## ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో ప్రత్యేక వార్డు సభలు



**హాలియా, జూన్ 10 జనంసాక్షి:** ప్రజాపాలన ప్రగతి కార్యాచరణ ఐదో విడతలో భాగంగా హాలియా పురపాలక సంఘ పరిధిలోని 4, 5, 9 వార్డుల్లో బుధవారం ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు. పురపాలక సంఘ అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలో పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ జనపనార, గుడ్డతో తయారైన సంచులను వినియోగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పురపాలక సంఘ సీనియర్ సహాయకుడు కె. సైదులు వివరించారు. ఇంటి వద్దే తడి, పొడి, ఆరోగ్య సంబంధ వ్యర్థాలు, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలను విడివిడిగా వేరు చేయాలని సూచించారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం చేపట్టేవారు వర్షపు నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రత్యేక వార్డు సభల కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అభిప్రాయాలను వెల్లడించగా, వార్డు ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, మహిళలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేసిన అధికారులు

**ఎర్రుపాలెం, జూన్ 10 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ ఆయాలు ఎంపికలలో ప్రచారం లేకుండా అధికారులు గోప్యంగా ఎంపిక చేయడంపై అర్హత కలిగిన వారికి అవకాశాలు ఇవ్వ కుండా పలువురు అధికారులు ప్రచారం లేకుండా లాలూచీపడి పైరవీలు చేసిన వారిని ఎంపిక చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ స్థానిక రెసిడెన్సి సర్టిఫికెట్లు అప్లై చేసిన వారిని పట్టించుకోకుండా రికమండేషన్ చేసిన వారికి పైరవీలు సర్టిఫికెట్లు ఇచ్చి వారిని ఎంపిక చేసినట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆదేశాలను బే?కతర్ చేస్తూ ఎరుపాలెం విద్యాశాఖ అధికారి తనదైన స్టైల్ లో వ్యవహార నడిపించి అర్హుల ఎంపికల విషయంలో అవకతవకలకు పాల్పడ్డట్టు పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా కనీసం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ కొందరి రాజకీయ నాయకుల ప్రమేయంతో పబ్లిక్ ప్రచారం చేయకుండా కనీసం మీడియాకి ప్రెస్ మీట్ పెట్టి ప్రచారం కూడా చేయని పరిస్థితుల్లో ఎర్రుపాలెం విద్యాశాఖ అధికారి ఉండడంపై పలువురు అనుమానిస్తున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ అంగన్వాడి ఏజ్ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహిస్తూ అంగన్వాడి సెంటర్ లను టార్గెట్ చేస్తూ మీ దగ్గర ఉన్న పిల్లలను లిస్టులను వెంటనే అందించాలని పల అంగన్వాడీ సెంటర్లకు ఆదేశాలిస్తూ ఎంఈఓ వారిని బెదిరింపులు గురి చేస్తున్నట్లు ఆరోపణలుఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యే సమయం వచ్చిన ప్పటికీ ఇప్పటివరకు ఎర్రుపాలెం మండలం లో ఎన్ని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు న్నాయి. అనుమతులు లేని పాఠశాలలు ఎన్ని అనే విషయంపై ఇంతవరకు మీ డియా కు విషయం తెలపకుండా ఉంచ డంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రుపాలెం ఎంఈఓ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ విద్యాశాఖ అధికారి గా పనిచేస్తున్నాడా లేక ప్రైవేట్ పాఠశాలల తొత్తుగా పని చేస్తున్నాడా అనే విషయంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ పాఠశాలలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# అసంపూర్తి రోడ్డు నిర్మాణంతో గ్రామస్తుల అవస్థలు

### రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 10 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి గ్రామంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి చాలా కాలం గడిచినా ఇప్పటికీ పూర్తికాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనివార్య కారణాలతో రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో రహదారిపై దుమ్ము, దూళి అధికంగా ఎగసిపడుతూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజూ దుమ్ము కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మరియు సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని, ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జుబ్బూరు రమేష్, ఓబీసీ జిల్లా నాయకుడు జటంగి కృష్ణ, బాల వెంకటరెడ్డి, దేవిభాల కిరణ్, యన్నం శ్రీను, చిన్నం అప్పారావు, బత్తుల వెంకటరావు తదితర నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరు పోలీస్ స్టేషన్ కు 30 బారికేడ్లు అందచేత

### సరస్వతి ఐరన్, నాగార్జున సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత బారికేడ్స్

**మణుగూరు, జూన్ 10 (జనంసాక్షి):**
శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రజల రక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడుతాయని మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు అన్నారు. బుధవారం మణుగూరు సరస్వతి ఐరన్, నాగార్జున సిమెంట్ ఆధ్వర్యంలో మణుగూరు పోలీస్ స్టేషన్ కు 30 బారికేడ్లు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బారికేడ్స్ అవసర ముందని నాగార్జున సిమెంట్ సరస్వతి ఐరన్ నిర్వాహకులకు తెలుపగా వెంటనే స్పందించి బారికేడ్స్ అందచేసారు. మణుగూరు పోలిష్ స్టేషన్ కు వాహనాల వేగాన్ని తగ్గించడానికి, తాత్కాలికంగా రోడ్లను దారి మళ్లించడానికి వాహనదారులను తనిఖీ చేయడానికి ఇవి ఉపయోగపడతాయి. పండుగలు, సభలు, వీఐపీల పర్యటనలు, ముఖ్యమైన సమావేశాలు, లేదా నేరం జరిగిన ప్రదేశాలలో



అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా అడ్డుకోవడానికి ధర్నాలు, ఆందోళనలు, అల్లర్లు జరిగినప్పుడు ప్రజలను రక్షించటానికి ఉపయోగ పడుతాయన్నారు. నాగార్జున సిమెంట్ సరస్వతి ఐరన్ నిర్వాహకులకు పోలిష్ శాఖ వారి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సిఐ నాగబాబు, సరస్వతి ఐరన్ నిర్వాహకులు పి.వి. ఎన్ రాజు, నాగార్జున సిమెంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కిరణ్ రాజు, జి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# మత ఐక్యతతో మానవత్వాన్ని పెంపొందిద్దాం

### బిషప్ అంతోని దాస్, బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్



**ఖమ్మం రూరల్, జూన్ 10 (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలోని బిషప్ హౌస్ పాస్టరల్ సెంటర్‌లో సీసీబీఐ, టీసీబీసీ ఆధ్వర్యంలో ఎక్యూమెనిజం (మత ఐక్యత)పై రాష్ట్ర స్థాయి సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల కతోలిక బిషప్ లు మండలి రాష్ట్ర చైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ పిల్లి అంతోని దాస్, ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పేందుకు మత ఐక్యత, మానవత్వ విలువలు అవసరమని అన్నారు. అన్ని మతాల్లోని గొప్ప సందేశాలను ప్రజలకు చేరవేసి శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పలువురు ఫాదర్లు, సిస్టర్లు, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ అంతయ్య, జిల్లా సెక్రటరీ మాన్సిగ్నోర్ రెవరెండ్ ఫాదర్ తప్పెట శౌరి సమన్వయం చేశారు.

# వెల్నెస్ సెంటర్లో మందుల కొరత

**○మందులు లేక వెలవెల పోతున్న వెల్నెస్ సెంటర్ ○అన్ని రకాల మందులు సరఫరా చేయాలి**
**○దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి**

**దేవరకొండ, జూన్ 09 (జనంసాక్షి)**
ఉద్యోగులకు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం జిల్లా కేంద్రములో ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్లలో మందులు లేక వెలవెల బోతున్నాయని దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. వెల్నెస్ సెంటర్లో మంగళవారం వెళ్లిన వారికి 10 నుంచి 20 రకాల మందులు డాక్టర్లు వ్రాయగా మందులు అందజేసే విభాగము లో 3 రకాలు, 5 రకాలు మందులు మాత్రమే అందజేస్తున్నారని వాపోయారు. దింతో ఉద్యోగులు, పెన్షనర్స్ ఆందోళన చెందుతున్నారని అన్నారు. బి పి, గుండెకు సంబందించిన, మోషన్ ఫ్రీ, గ్యాస్ గోళీలు, కీళ్ల నొప్పుల క్రీమ్ లాంటి మందులు కూడా అందుబాటులో లేవని సిబ్బంది చెప్పడం విడ్డురముగా వుందని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి అన్నిరకాల మందులు సరఫరా చేయాలని అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కోశాధికారి పంగునూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పదమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ తదితరులు డిమాండ్ చేశారు.



# ధాన్యాన్ని కోనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

### టిఆర్ఎస్ నాయకులు, మట్టి పల్లి వెంకట్



**తుంగతుర్తి జూన్ 9 (జనంసాక్షి)**
కల్లాలల్లో వున్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బి ఆర్ ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ఆరోపించారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలతో ధాన్యము తడిసి రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి, అధికారులు మె?ద్దు నిద్ర పోతున్నారని ఆయన ఆరోపించారు ,దాదాపు రెండు నెలలుగా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని రైతులు కాపాడుకుంటూ వస్తున్నారు. రైతులు నార్లు పోసేవరుకు కూడ ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడం సిగ్గు చేటు అని వారు అన్నారు, రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో ధన్యాము పూర్తిగా తడిసి మె?లకలు వస్తున్నాయని ఇదే అదునుగా చూసి మిల్లర్ లు రైతులు నుండి కటింగ్ పేరుతో కింటాకు 4కేజీలను తరుగు పేరుతో దోచుకుంటున్నారని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే తరుగు లేకుండా కోనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .

## అత్యాచార నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**తిరుమలాయపాలెం, జూన్ 10, (జనంసాక్షి) :**



ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసివేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితుడు, లారీ డ్రైవర్ గౌస్‌కు కఠిన శిక్ష విధించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన మాట్లాడారు. ఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని కోరారు. బాలికలు, మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత బాలికకు ప్రభుత్వ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## డివైడర్ను ఢీకొన్న ఆటో.. డ్రైవర్ మృతి

**బూర్గంపహాడ్ జూన్ 10 (జనంసాక్షి)**



డివైడర్ కు ఆటో ఢీకొనగా డ్రైవర్ మృతిచెందిన ఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో మంగళవారం రాత్రి జరిగినది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక గాంధీనగర్లో నివసిస్తున్న శివ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి సారపాక వారాంతపు సంత నిర్వహించే ప్రాంతం వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది. దీంతో ఆటో ఒక్కసారిగా పల్టీకొట్టడంతో డ్రైవర్ శివ కిందపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, వాహనదారులు చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి శివను తరలించగా కొద్దిసేపటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## మధిర పట్టణం లో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

**మధిర, జూన్ 10 (జనంసాక్షి):**



మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా బాలయ్య అభిమాని నరమనేని అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా బాలయ్య బాబు మరిన్ని సినిమాలు చేస్తూ ప్రజలను అలరించాలని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిళ్లపల్లి కృష్ణప్రసాద్,కిషోర్,ముత్తారపు గోపి,. యర్రం వెంకటకృష్ణ,ఫణి,మాట్టూరి దుర్గ,గుదే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కామాంధున్ని కఠినంగా చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయ పాలెం, జూన్ 10, (జనంసాక్షి)**



ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, అనంతరం మూడంతస్తుల భవనం పై నుంచి తోసివేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలతో బాలిక ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. నిందితుడు లారీ డ్రైవర్ మొహమ్మద్ గౌస్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని డిమాండ్ చేశారు. ఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని, బాధిత బాలికకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## జర్నలిస్టు కుమారునికి చికిత్స కోసం ఆర్థిక సహాయం

### చేయూత అందించిన టి.జె.ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్

**ఖమ్మం జూన్ 10, (జనంసాక్షి) :**



వి ఫైవ్ కోఆర్డినేటర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ కే. వెంకటేశ్వర్లు ( కే. వి) కుమారునికి శస్త్ర చికిత్స కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా కమిటీ చేయూత అందిం చింది. కే. వి. కుమారునికి తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తి వెన్నుముక్కకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు బుధవారం ఖమ్మంలో జర్నలిస్టు కెవికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా వారు స్పందిస్తూ.. టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ బాధిత జర్నలిస్టు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహకారాన్ని ఇప్పటికే అనేకమందికి తమ యూనియన్ పక్షాన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నాయకులు కళ్యాణ్, జక్కుల వెంకటరమణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర, జూన్ 10 (జనంసాక్షి):**



ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు.మధిర మున్సిపాలిటీ లోని ఇల్లందులపాడు స్మశాన వాటిక వెళ్లడాని రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నగర అభివృద్ధి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగా, బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రోడ్లు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం ద్వారా ఇల్లందులపాడు గ్రామం వాసుల చిరకాల సమస్య తీరుతుందని, రాకపోకలకు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్,మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనెటిక్ ఇజ్రాయిల్ పాల్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకటరమణ గుప్తా,రంగ శీను, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,సుధాకర్, ఇల్లందులపాడు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై కలెక్టరేట్ వద్ద సిపిఐ ఆందోళన

**○ మార్కెట్ యార్డులో దళారులు ప్రవేశించి సగం ధరకే ధాన్యం కొనుగోళ్లు ○ ముప్ప వెంకటేశ్వరరావు (లడ్డా)**

బూర్గంపహాడ్ జూన్ 10 (జనంసాక్షి)

పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలపై పేద ప్రజలపై అధిక భారం మోపుతున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వంపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్ప వెంకటేశ్వరరావు (లడ్డా) మాట్లాడుతూ రైతులు మార్కెట్ యాడ్లు చుట్టూ తిరగడమే తప్ప కొనే నాధుడే కరువైపోయారని, మార్కెట్ యార్డులోకే దళారులు ప్రవేశించి సగం దొరకే కొనుగోలు చేయడం అంటే అంతటి దౌర్భాగ్యం ఎక్కడ ఇంతవరకు లేదన్నారు. మూడు రాష్ట్రాల ఎన్నికల కోసం గుంట కాడ నక్కలాగా కాపు కాసిన కేంద్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని, అందులో భాగంగా నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ విపరీతంగా పెంచుతుందన్నారు. ఈ ప్రభుత్వం పెద్దపెద్ద కార్పొరేటర్స్ వ్యక్తుల కోసం తప్ప పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదని, రైతే రాజని చెబుతున్న ఈ ప్రభుత్వాలు రైతులకు కావాల్సిన యూరియా, పోషకాలు సరైన సమయంలో అందించడంలో ఘోర వైఫల్యం చెందారన్నారు. రైతులు కొత్తగా యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేయాలని అది ఎలా చేయాలో అర్థం కాక సామాన్య రైతులు సతమతమవు తున్నారన్నారు. దీనివల్ల సామాన్య రైతులు బేజారవుతున్నారని, ఇంత కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక విధానాలను చట్టాలను తట్టుకోలేక చావే శరణ్యం అనే పరిస్థితి రైతులకు ఏర్పడిందన్నారు.







రైతులను ఏడిపించిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, త్వరలోనే ఈ ప్రభుత్వాలకు ఆ గతి పడుతుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు, బడుగు బలహీన వర్గాల మీద, రైతుల మీద, కార్మికుల కర్షకులు మీద జరిగే వ్యతిరేక విధానాలపై వాళ్ళకి ఎప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రాణ త్యాగాలకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి సిపిఐ జిల్లా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండలం పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**నూతనకల్ జూన్ 10(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం లింగంపల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయనకు భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదాసు చిన్న వెంకన్న ఉప సర్పంచ్ కారింగుల శేఖర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మున్న లింగయ్య యాదవ్ బోయిని మల్లయ్య యాదవ్ జువాడి వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్లు సూరినేని మురళీధర్ రావు బిఆర్ఎస్ మండల నాయకులు రేసు వెంకటేశ్వర్లు సర్పంచ్ జటంగి సరితా కృష్ణా యాదవ్ మధు అశోక్ శేఖర్ మల్లేష్ మరియు మున్న మల్లయ్య అభిమానులు ప్రశాంత్ యాదవ్ గోపీచంద్ కె హర్షిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

